శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## మహిళా అభ్యున్నతే ధ్యేయం



**నెల్లూరు రూరల్, జనవరి 31, ప్రభాతవార్త** నెల్లూరు మినీ బైపాస్ లోని మహేశ్వరి పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన నాల్గో విడత పొదుపు మహిళలకు ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పొదుపు మహిళలకు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్న ఏకైక నాయకుడు మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రతి ఒక్కరూ ఆయనకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్షాలన్ని ఏకమై అబద్ధపు హామీలు ఇస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని వారి మాటలు నమ్మొద్దు అన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి రూరల్‌లో పోటీ చేస్తున్న నాకు రూరల్ ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పొట్లూరు స్రవంతి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, మాజీ డీసీసీబీ అధ్యక్షులు ఆనంద్, విజయ్‌కుమార్‌రెడ్డి, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి, రంగారెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు ధర్నా వెంకయ్య, జిల్లా వైసీపీ మహిళా అధ్యక్షురాలు గౌరీ, సన్నపురెడ్డి, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించండి



**సైదాపురం, జనవరి 31, ప్రభాతవార్త** రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ,పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్ తెలిపారు. మండల కేంద్రమైన సైదాపురంలోని మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అనే కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలన ఉన్నప్పుడు ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని, అభివృద్ధి జరగాలంటే మరలా రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంటా శ్రీనివాసరెడ్డి, తిరుపతి జిల్లా మహిళ అధ్యక్షురాలు తేజవతి, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అప్పిరెడ్డి చేసిన అభియోగాలు పూర్తిగా అవాస్తవం



**నెల్లూరు,జనవరి31 ప్రభాతవార్త-విద్య** వైకాపా నాయకులు, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి తమ విద్యాసంస్థలపై కొన్ని అభియోగాలు చేస్తూ ఎన్నికల సంఘానికి ఫిర్యాధు చేయటం కక్షపూర్తిచ చర్యలేలనని, ఆయన మోపిన అభియోగాలు పూర్తిగా అవాస్థవమైనవని నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని స్థానిక మినిబైపాస్‌లో గల నారాయణ పాఠశాలలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతు తమ విద్యాసంస్థల్లో విద్యార్థుల డేటాను సేకరించి అలాగే ఓటర్ల వ్యక్తిగత డేటాను సేకరించి ఓటర్లుగా మార్చుకుని వారిని ప్రలోభ పెటుడుతన్నామని లేళ్ళ తమపై ఆరోపణలు చేశారన్నారు. ఇవి పూర్తిగా అవాస్తవమన్నారు. నారాయణ విద్యాసంస్థలు ఎప్పుడూ అలాంటి పనులకు పాల్పడినట్లు చరిత్రలో లేదన్నారు. అనేక రా ష్ట్రాల్లోని తమ విద్యాసంస్థల్లో వేలమంది సిబ్బంది, లక్షలమంది విద్యార్థుల అభవిష్యత్ కోసం నిత్యం తాము పాటుపడుతున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల వివరాలు మాత్రమే తమ వద్ద ఉంటాయని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చైల్డ్ ఇన్‌ఫో మారిదిగానే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూడిఐఎస్‌ఈ ప్లస్ వెబ్‌సైట్ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు విద్యార్థుల సమాచారాన్ని అందులో పొందుపరచటం జరుగుతుందన్నారు. ఎన్నికల నియామావళి ్లని అనుసరించిగానీ లేదా ఇతర మరే ఉద్దేశ్యంతో గానీ విద్యార్థుల సమాచారాన్ని తాము స్వీకరించబోమని స్పష్టంచేశారు. అలాగే ఎమ్మెల్సీ నగరంలోని బిబి నగర్ ప్రాంతాన్ని ఉదహరిస్తూ చేసిన ఆరోపణలు కూడా పూర్తిగా సత ్యదూరమన్నారు. ఎంతో ప్రతిష్ట కలిగిన తమ విద్యాసంస్థలపై ఇటువంటి చౌకబారు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోబోయని న్యాయపరంగా ఎదుర్కొనేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిల్లుపాడు విజయిభవ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే మేకపాటి



**చేజర్ల జనవరి 31 ప్రభాతవార్త** చేజర్ల మండలంలోని బిల్లుపాడు గ్రామంలో బుధవారం విజయిభవ యాత్రలో ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని నూతనంగా నేర్మించిన సైడు కాలువలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కార్యచరణ తయారు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటినీ ఆర్థికంగా అబివృద్ధి చేసేందుకు సంక్షేమపథకాలను ఇస్తున్నామని అన్నారు . అదే విధంగా రెవిన్యూ సమస్యలు పరిష్కారం చేస్తున్నామని తెలియజేశారు. కాగా యనమదల గ్రామంలో విజయిభవ యాత్రలో పాల్గొని నూతనంగా నేర్మించిన గ్రామ సచివాలయం రైతు భరోసా కేంద్రం ఆరోగ్య ఉపకేంద్రాలను అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో వైకాపా పార్టీనాయకులు జడ్‌పిటిసి సభ్యులు పీర్ల పార్ధసారధి, ఎంపిపి తూమాటి విజయ్‌బాస్కర్‌రెడ్డి,మాజీ ఎంపిపి అన్నలూరు శ్రీనివాసులునాయుడు, కొమ్మి సిద్దుల నాయకులు ప్రజాప్రతినిధులు, అధికారులు , వైసిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు నారా భువనేశ్వరి పరామర్శ



**ఉలవపాడు, జనవరి31,ప్రభాతవార్త** నిజం గెలవాలి కార్యక్రమం పేరుతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించేందుకు వచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరికి కందుకూరు నియోజకవర్గ ప్రజలు నీరాజనం పలికారు. నియోజకవర్గ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పెద్దఎత్తున నాయకులు,మహిళలు,కార్యకర్తలు,తరలివచ్చి నారా భువనేశ్వరివెంట కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయంత్రం 6గంటలకు సింగరాయకొండ హైవే వద్దకు భువనేశ్వరి చేరుకోగానే, నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షలు అబ్దుల్ అజీజ్,నియోజకవర్గ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు దంపతులు,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తదితరులు ఆమెకు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు భువనేశ్వరిని శాలువాతో సత్కరించారు. అనంతరం కరేడు ర్యాంపు మీదగా చంద్రబాబు అరెస్టు పట్ల మృతి చెందిన కుటుంబాల దగ్గరకు వెళ్లి వారిని పరామర్శించి వారికి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెండు కుటుంబాలకి కలిపి ఆరు లక్షల రూపాయలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణం తనిఖీ



**అనంతసాగరం, జనవరి31,ప్రభాతవార్త** : మండలంలోని గోవిందంపల్లి , చిలకలమర్రి, పాతాళపల్లి, పడమటి కంభంపాడు గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను ఉదయగిరి వ్యవసాయ సంచాలకులు పి.చెన్నారెడ్డి బుధవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా దుకాణాదారులకు ఎంఆర్‌పి కంటే ఎక్కువ ధరలకు ఎరువులు అమ్మరాదని, రేట్ల పట్టిక ప్రజలందరికీ కనిపించేలా ప్రతిరోజూ స్టాక్ ఎంత ఉందో తెలియజేయాలని, కొనుగోలు చేసిన ప్రతి ఒక్కరికి జిఎస్‌టి బిల్లు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. మండల వ్యవసాయాధికారి పి.శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

# బూత్‌లెవల్ ఏజెంట్లను త్వరగా నియమించుకోవాలి

**నెల్లూరు అర్బన్,జనవరి31,ప్రభాతవార్త** ఎన్నికలు సమీపిస్తున్నందున ఎన్నికల్లో పాల్గొనే రాజకీయ పార్టీలు బూత్‌లెవల్ ఏజెంట్లను త్వరగా నియమించుకోవాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ హరినారాయణన్ మాట్లాడుతూ రాజకీయపార్టీలు పోలింగ్ ఏజెంట్లను నియమించుకోవాలన్నారు. పార్టీ ప్రతినిధులతో ప్రతివారం సమావేశం నిర్వహిస్తామని వారు కోరిన ప్రకారం సమాచారం అందిస్తామన్నారు, జిల్లాలో 2317పోలింగ్ కేంద్రాలకు 2317 మంది బిఎల్‌ఓలను 232మంది సూపర్వైజర్లను నియమించినట్లు చెప్పారు. కేంద్రాల్లో ఈవీఎంల వినియోగంపై యువతకు,ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏర్పాట్లు చేశామని ముందుగా తెలిపిన సమాచారం మేరకు ఎంపిక చేసిన ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ లవన్న,వైసీపీ నుండి మురళీధర్‌రెడ్డి,టిడిపి నుండి ఎస్‌కె రసూల్,బిజెపి నుండి శ్రీనివాసులు,కంగ్రెస్ నుంచి బాలసుధాకర్ సిపిఎం నుండఇ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



# బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

**ఆత్మకూరు ,జనవరి31,ప్రభాతవార్త :** నెల్లూరులోని మేకపాటి క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఆత్మకూరు నియోజకవర్గంలోని పలు మండలాలకు నుండి నూతనంగా ఉద్యోగాలు పొందిన ఒక అంగన్‌వాడీ కార్యకర్త, 9మంది సహాయకులకు నియమాక పత్రాలను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు బాలింతలు, గర్భిణీల బాధ్యతను మీకు అప్పగిస్తున్నారని క్రమం తప్పకుండా వారికి సూచనలు, సలహాలు అందించడంతోపాటు పౌష్టికాహారం అందజేసేలా చూడాలన్నారు. ప్రతి చిన్నారికి అవసరమైన విద్యాబుద్ధులు నేరి ్ప వారిని పాఠశాలల్లో చేర్చే విధంగా బాధ్యతలు తీసుకోవాలని తమ తరుపున ఏదైనా సహాయం అవసరమైతే అడగాలని, చిన్నారుల, బాలింతల, గర్భవతులు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు.



# నారా భువనేశ్వరికి ఘనస్వాగతం పలికిన జిల్లా నేతలు

**కందుకూరు,జనవరి31,ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గంలో నిజం గెలవాలి అనే కార్యక్రమం భాగంగా బుధవారం సాయంత్రం మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి దేవీ కందుకూరు వచ్చారు. ఇందులో భాగంగా కందుకూరు టిడిపిఇన్‌చార్జి ఇంటూరినాగేశ్వరరావు, ఆయన సతీమణి ఇంటూరి సౌజన్య ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా సింగరాయకొండవరకు వెళ్లారు. అక్కడ నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో భువనేశ్వరిదేవిని కలిసి స్వాగతం పలికారు. అజీజ్,ఇంటూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ నాయకులు



కంచర్ల శ్రీకాంత్,పలువురు మహిళలు భువనేశ్వరికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆమె ఉలవపాడు మండలం ఆత్మకూరు గ్రామంలోని చంద్రబాబునాయుడు అరెస్టు సందర్భంగా మృతిచెందిన కుటుంబాలను పరామర్శించి, వారి కుటుంబాలకు చెక్కులను అందజేశారు. అనంతరం బుధవారం రాత్రి కందుకూరులో విడిది చేశారు. గురువారం కందుకూరు నియోజకవర్గంలోని గుడ్లూరు మండలంలో పలు గ్రామాలను సందర్శించి ఉదయగిరి నియోజకవర్గంలోకి అడుగుపెడతారు. జిల్లా పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ఆయన ఆశా భావం వ్యక్తపరిచారు. భువనేశ్వరికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## అక్కా చెల్లెమ్మలకు జగనన్న ఆర్థిక భరోసా

**ఉలవపాడు,జనవరి31,ప్రభాతవార్త** రాష్ట్రంలోని అక్కచెల్లమ్మల జీవితాల్లో ఆర్థిక విలువలు ఉండాలనే ఆంక్షతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అధికశాతం సంక్షేమ పథకాలను మహిళ పేర్లతో అమలు చేశారన్నారు. అందులో భాగంగా ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే పొదుపు మహిళలు తీసుకున్న రుణాలకు సంబంధించి నగదును వారి ఖాతాల్లో జమ చేసి రుణమాఫీ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉలవపాడు గవర్నమెంట్ హైస్కూల్ ప్రాంగణంలో వైయస్సార్ ఆసరా 4వ విడత సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. వైయస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పొదుపు మహిళలతో కలిసి వారు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మానికల నాగలక్ష్మీ,జడ్పిటిసి చేవూరి అరుణ,ఎంపీపీ వాయిల మస్తాన మ్మ, కోఆప్షన్ నెంబర్ ఖాదర్‌భాషా ,రమణయ్య,పొదుపుసీసీలు,విఓఎలు తదితరులు పాల్గొన్నారు.



## మునుపెన్నడూ లేని విధంగా గ్రామాలలో అభివృద్ధి పనులకు పెద్దపీట

**కావలి, జనవరి 31 ప్రభాతవార్త** ఎన్నడూ లేని విధంగా గ్రామాలలో అభివృద్ధి పనులకు జగనన్న ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి రూరల్ మండలం ఆముదాలదిన్నె నుంచి ఏనుగులబావి వరకు తారురోడ్డు పనులను బుధవారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. అభివృద్ధికి చిరునామా జగనన్న ప్రభుత్వమన్నారు. కావలి నియోజకవర్గ పరిధిలో 23 కోట్ల రూపాయలతో శరవేగంగా రోడ్డు పనులు జరుగుతున్నాయన్నారు. గత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో ప్రచార ఆర్భాటంతో శంఖుస్థాపనలు చేసి పనులను విస్మరించారన్నారు. తమ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవ శిలాఫలకాలు ఆవిష్కరిస్తున్నామన్నారు. ఆముదాలదిన్నె నుంచి



ఏనుగులబావి వరకు ఎయంసి నిధుల ద్వారా రోడ్డు టెండర్లు రావడం దానికి సంబంధించిన కాంట్రాక్టర్లు టెండర్లు వేయడం జరిగిందన్నారు. పనులు పూర్తి చేశామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటించినప్పుడు ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చినట్లు తెలిపారు. గ్రామాలలో సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్లతో పాటు గ్రామాలకు సంబంధించి ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చి ధైర్యంగా ప్రజల ముందుకు వస్తున్నామన్నారు. మీ కుటుంబాలకు మంచి జరిగి వుంటే మీ బిడ్డను ఆశీర్వదించండి అని ధైర్యంగా అడిగిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు.

రానున్న రోజులలో ప్రజల సంక్షేమం, అభివృద్ధికి, రోడ్లకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక పచ్చ మీడియా పిచ్చిపిచ్చి రాతలు రాస్తున్నాయని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, చెన్ను ప్రసాదరెడ్డి, ఆముదాలదిన్నె సర్పంచ్ బ్రహ్మానందం, మాజీ జెడ్పీటీసీ కందుల శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, పొట్టెయ్య, కళ్యాణ్, దాసు, జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో మెరుగైన వైద్యసేవలు అందించండి

**నెల్లూరు అర్బన్,జనవరి31,ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించి,ప్రజలకు వైద్యాన్ని మరింత చేరువ చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జగనన్న ఆరోగ్య సురక్ష-2,ఆయుష్మాన్ భారత్,ఈకేవైసీ,కార్డుల పంపిణీ కులగణన,జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై జిల్లా అధికారు లు,అర్డీఓలు, ఎంపీడీవోలు,మున్సిపల్ కమిషనర్ బుధవారం తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష 2.0శిబిరాల్లో ఓపి రిజిస్ట్రేషను సంఖ్యను పెంచాలని,క్షేత్రస్థాయిలో మెరుగైన వైద్యం అందించాలన్నారు. సురక్ష 1.0లో



గుర్తించిన రిఫరల్ కేసులు,కంటివెలుగుకు సంబంధించి కాంట్రాక్ట్ ఆపరేషన్లను పెండింగ్లో లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వం కొత్తగా ఇస్తున్న ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ వేగవంతం చేసి త్వరగా అందరికీ అందే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్,ఎంపీడీవోలు,మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంపై ఎంపీడివోలు శ్రద్ధ పెట్టాలన్నారు. చిన్నరులకు జగనన్న ధ్రువీకరణ పత్రాలు,ఆధార్‌కార్డులు ప్రక్రియ వేగవంతం చేయాలని సంబంధింత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో బి.చిరంజీవి,జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత,డిఆర్‌ఏ పిడి సాంబశివారెడ్డి,హౌసింగ్ పీడీ నాగరాజు,జిల్లా వైద్యాధికారి పెంచలయ్య,నుడా విసి బాపి రెడ్డి , మత్స్య, పశుసంవర్ధకశాఖజేడీలు నాగేశ్వరరావు,మహేశ్వరుడు,ఇరిగేషన్ ఎస్‌ఈ కృష్ణమోహన్,వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నేడు ప్రభగిరి పట్టణానికి మంత్రి కాకాణి రాక

**పొదలకూరు జనవరి 31 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పొదలకూరు మండలంలోని ప్రబగిరి పట్టణానికి బుధవారం విచ్చేస్తున్నట్లు వైసిపి అధికార వర్గం బుధవారం ఒక ప్రకటనలో పేర్కున్నారు. ప్రభగిరి పట్టణం గ్రామంలో నూతనంగా నేర్మించిన సచివాలయాన్ని ,సిసి,డ్రైన్‌లను ఆయన ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం పొదలకూరు పట్టణంలోని అగచాట్ల పురంలో నిర్వహించే గంద మహోత్సవంలో పాల్గొంటారని తెలిపారు.

## వైసిపి హయాంలో మహిళలకు పెద్ద పీట



**సీతారామపురం జనవరి 31 ప్రభాతవార్త :** ప్రభుత్వ సంక్షేమ పథకాలలో పదవుల కేటాయింపులలో మహిళలకు అధిక ప్రాధాన్యతను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కల్పిస్తున్నారని ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. సీతారామపురంలో బుధవారం వైఎస్ఆర్ ఆసరా నాలుగోవిడత చెక్కుల పంపిణి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం ఆయన మాట్లాడుతు అవినీతి అక్రమాలు వివక్షతలకు తావు లేకుండా సంక్షేమపథకాల ద్వారా నేరుగా మహిళల ఖాతాలో నగదు జమ చేస్తు మహిళసాధికారత వైపు వైసిపి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఉదయగిరి నియోజకవర్గం ప్రజల అభివృద్ధికి గత 40 సంవత్సరాలుగా మేకపాటి కుటుంబం శ్రమిస్తుందని ముఖ్యంగా ఉదయగిరి నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకునేందుకు వెలుగొండ ప్రాజక్టును తీసుకొచ్చామని పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. ఉదయగిరి నియోజకవర్గం ప్రజలు సశ్యశ్యామలంగా అభివృద్ధి బాటలో నడవాలంటే రాబోయే ఎన్నికలలో వైఎస్ఆర్‌సిపికి అధిక మెజార్టీ తీసుకొని రావాలని అన్నారు. ఎమ్మెల్యేగా తనను ,ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి చింతంరెడ్డి పద్మావతి, రాష్ట్ర బిసి కార్పోరేషన్ డైరక్టర్ పిసి అల్లూరురాజు, వైసిపి మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, వైస్ ఎంపిపి కృష్ణారెడ్డి, కలివెల ఎలిసికుమార్, ఎంపిటిసి చప్పిడి వెంకటమ్మ, సర్పంచ్‌లు మునగల రామచంద్రారెడ్డి, దుర్గాప్రసాద్‌యాదవ్, వైసిపి యూత్ జాయింట్ సెక్రటరీ పిఎం కృష్ణం రాజు, వైసిపినాయకులు దుగ్గిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, ఎంపిటిసి దుగ్గిరెడ్డి వెంకటలక్ష్మీకాంతమ్మ, తహసిల్దారు ఎం.వికె సుధాకర్‌రావు, ఇఒపిఆర్‌డి భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాలు మార్చాలని కోరినా గోడు వినని అధికారులు

**కావలి, జనవరి 31 ప్రభాతవార్త ;** విద్యుత్ స్తంభాలు మార్చి ప్రజల్ని ఆదుకోవాలని అధికారుల చుట్టు చెప్పులరిగేలా తిరిగినా స్పందన లేదని 33వ వార్డు ప్రజలు వాపోయారు. బుధవారం పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్ సతీమణి సుగుణమ్మ 33వ వార్డులో పర్యటించారు. స్థానికులతో ఆమె ముచ్చటించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు ఆమెను ఆప్యాయంగా పలకరించి స్వాగతం పలికారు. 33వ వార్డులోని వాయునందన ప్రెస్ రోడ్డు సమస్యలను ప్రజలు ఆమె దృష్టికి తెచ్చారు. ఇక్కడ ఏర్పాటు చేసిన విద్యుత్ ఐరన్ స్తంభాలు దెబ్బతిని ఇబ్బందిగా మారాయన్నారు. ప్రమాదాలు చోటుచేసుకోక ముందే ఈ స్తంభాలు మార్చి సిమెంట్ స్తంభాలు వేయాలని పలుమార్లు అధికారుల చుట్టు తిరిగినా పట్టించుకోవడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి ఈ సమస్య పరిష్కారం చూపాలని వారు ఆమెను కోరారు. స్పందించిన పసుపులేటి సుగుణమ్మ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## ముసునూరులో పలు వాటికి ఎమ్మెల్యే శంఖుస్థాపనలు



**కావలి, జనవరి 31 ప్రభాతవార్త :** కావలి ముసునూరులో బుధవారం పలు వాటికి కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి శంఖుస్థాపనలు చేశారు. నాయీ బ్రాహ్మణులకు సంబంధించిన త్యాగరాజ భవనం, భవన కార్మికుల భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే శంఖుస్థాపనలు చేశారు. నాయీ బ్రాహ్మణులు, భవన కార్మికులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాలలో వైసిపి నేతలు, ఆ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరికికి ఘనస్వాగతం పలుకుతాం



**ఆత్మకూరు, జనవరి31, ప్రభాతవార్త :** ఆత్మకూరు మున్సిపాల్టీ పరిధిలోని 23వ వార్డు అల్లీపురం గ్రామానికి ఈనెల 2వ తేదీ నారా భువనేశ్వరి రానున్నారని ఇటీవల నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ నేపథ్యంలో టివి చూస్తూ అల్లీపురం గ్రామానికి చెందిన కముజుల వెంకటేశ్వర్‌రెడ్డి అనే తెలుగుదేశం పార్టీ కార్యకర్త గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలుసుకున్న నారా భువనేశ్వరి ఆ కుటుంబాన్ని నిజం గెలవాలి అనే కార్యక్రమం ద్వారా పరామర్శించేందుకు ఈనెల 2వ తేదీ ఉదయం 10గంటలకు అల్లీపురం గ్రామానికి రానున్న నేపథ్యంలో కుటుంబాన్ని ముందుగా వెళ్ళి వెంకటేశ్వర్‌రెడ్డి భార్యను పరామర్శించి నారా భువనేశ్వరి రానున్న విషయాన్ని తెలియపరచిన తెలుగుదేశంపార్టీ రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి పులిమి శైలజారెడ్డి , ఆత్మకూరు పట్టణ 23వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ మాజీ కౌన్సిలర్ చెరుకూరు పద్మావతమ్మలు ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అరెస్ట్‌ను తట్టుకోలేక గుండెపోటుతో మృతిచెందిన వెంకటేశ్వర్‌రెడ్డి టిడిపి వీరాభిమాని అని వైసిపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటివరకు తాను అందుకుంటున్న పెన్షన్ సైతం వదులుకొని తిరిగి తమ ప్రభుత్వం వచ్చిన తర్వాతే పెన్షన్ తీసుకుంటానని అప్పటి నుండి ఇప్పటివరకు ప్రభుత్వం అందిస్తున్న వృద్ధాప్య పెన్షన్ కూడా తీసుకొనకుండా ఉన్న పార్టీకి వీరాభిమానం కలిగిన కార్యకర్త వెంకటేశ్వర్లు రెడ్డి అని కొనియాడారు.

## పదవి విరమణ సన్మాన కార్యక్రమం



**సైదాపురం, జనవరి 31, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వేములచేడు పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి అమరావతి సెక్రటరేట్‌లో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న పసుపులేటి శ్రావణనందరావు పదవి విరమణ సందర్భంగా స్థానిక ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు బుధవారం సన్మాన సభ నిర్వహించారు. అదే విధంగా సైదాపురం మండలంలో ఉన్న పలు ప్రభుత్వ పాఠశాలల్లో గత 34ఏళ్లుగా ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న మన్నెం సుబ్బమ్మ పదవి వరమణ సందర్భంగా స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఆమె సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ మాట్లాడుతూ అంకితభావంతో విధులు నిర్వహించి విద్యార్థులకు బంగారు భవిష్యత్తు సుబ్బమ్మ అందించారని తెలిపారు. తాను ఇక్కడే అక్షరాభ్యాసం మొదలు పెట్టానని, ఇప్పుడు సన్మాన కార్యక్రమానికి విశిష్ట అతిథిగా రావడం చాలా గర్వంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, చంద్రమోహన్, ఇంద్రాణి, మునెమ్మ, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదానం



**తోటపల్లిగూడూరు, జనవరి 31, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లాకి చెందిన మాజీ విజయ డైరీ మేనేజర్, దివంగత గార్లపాటి రాధాకృష్ణయ్య 5వ వర్ధంతి సందర్భంగా ఆయన భార్య ప్రసూనమ్మ, కుమార్తె మంజుల అల్లుడు సురేష్, మనువడు సాయి చైతన్య వీరు విదేశాలలో ఉండటంతో వారి పిలుపు మేరకు వారి మేనల్లుడు మద్దినేటి అశోక్, మద్దినేటి శరత్ ఆధ్వర్యంలో రూరల్ మండలం నరుకూరు నారాయణరెడ్డి రోడ్డు మార్గంలోని శ్రీ శబరిగిరి అయ్యప్ప స్వామి దేవస్థానంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం నిర్వాహకులు బంకా యలమందయ్య మాట్లాడుతూ దేవస్థానం ద్వారా ప్రతి సోమ బుధవారాలతో పాటు కార్తీక మాసంలో దాతల సహాయంతో నిర్వహిస్తున్నామన్నారు. అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి అన్నదానికి ధన రూపేణా, వస్తు రూపేణ, తోచినంత ఆర్థిక సాయం అందించాలని భక్తులను ఆయన కోరారు.

## అనారోగ్యంగా ఉన్న కార్యకర్తకు అండగా కాకర్ల సురేష్



**ఉదయగిరి, జనవరి31, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని గంగులవారిచెరువుపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త అనంతరాజు రామరాజు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ నెల్లూరులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అతని ఆర్థిక పరిస్థితి బాగలేక వైద్య ఖర్చులను భరించలేని స్థితిలో ఉన్న అతని విషయం స్థానికుల ద్వారా తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ వెంటనే స్పందించి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ట్రస్ట్ ప్రతినిధులచే ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ట్రస్ట్ ప్రతినిధులు ఆసుపత్రికి చేరుకుని డాక్టర్ తుమ్మల భాస్కర్ ద్వారా నగదును రామరాజుకు అందించడం జరిగిందని తెలిపారు.

## జిల్లా ట్రెజరరీ క్రీడాపోటీలకు కరపత్రాల పంపిణీ



**ఉదయగిరి, జనవరి31, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని సబ్‌ట్రెజరరీ కార్యాలయంలో సిబ్బందికి, అధికారులకు క్రీడాపోటీలకు హాజరు కావాల్సిందిగా రాష్ట్ర, జిల్లా నాయకులు కరపత్రాలు అందజేశారు. పని ఒత్తిడి వల్ల, మానసిక ఆనందం కొరకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని ట్రెజరరీ ఏపిటీఎస్‌ఏ నాయకులు తెలిపారు. ఫిబ్రవరి 5,6తేదీల్లో జరిగే జిల్లా ట్రెజరరీ పోటీలకు ఆసక్తి ఉన్న ప్రతిఒక్కరూ పాల్గొనాలని తెలిపారు. కరపత్రాలను జిల్లాలోని అన్ని ట్రెజరరీ కార్యాలయాలకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి రమణారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ ప్రసిడెంట్ కిరణ్‌కుమార్, జిల్లా అధ్యక్షులు గోడ సుబ్రహ్మణ్యం, ఉపఖజానా అధికారి చిట్టేటిమమత, దయాకర్, సీనియర్ అకౌంటెంట్, ఏపీఎన్‌జీవో తాలూకా అధ్యక్షుడు బొమ్మతట్టు శ్రీహరి, చత్రపతి శివాజీ, కిషోర్‌కుమార్, నరేంద్ర, చంద్ర, ఆదిత్య, మాలకొండరావు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 8న చలోమాదిగ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**ఉదయగిరి, జనవరి31, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని గండిపాలెం రోడ్డులో గల అంబేద్కర్ భవనం వద్ద ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దాసరి సువర్ణరాజు పిలుపుమేరకు మాదిగల రాజకీయ సమన్యాయం సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నలుపు ప్రసాద్ ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. ఫిబ్రవరి 8వ తేదీన ఆంధ్రప్రదేశ్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ, ఉపకులాల సమన్యాయ మహాసభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు యేసుపోగు బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మాదిగ ఉపకులాలకు వారి జనాభా దామాసా ప్రకారం రాజకీయ అవకాశాలు కల్పించాలని, మరెన్నో వివరాలు వివరించేందుకు ఈభారీ బహిరంగ నిర్వహిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నుండి ప్రతి మాదిగ బిడ్డ, మేధావులు, ఉపకులాలు, అధిక సంఖ్యలోపాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎమ్మార్పీఎస్ నాయకులు తాతపూడి రాజశేఖర్, నల్లిపోగు ప్రసాద్, లక్కినేని రోజాప్రకాష్, మాముడూరు మల్లికార్జున, నాగెల్ల మనీష్, నల్లిపోగు సోమయ్య, గడ్డం వెంకటయ్య, కొమ్మూరి కిషోర్, జి.కన్నయ్య, ఈ.బాబు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ ఆసరా పథకంతో మహిళలకు లబ్ధి




**ఉదయగిరి, జనవరి31, ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలోని గండిపాలెం రోడ్డులో గల ఇరిగేషన్‌శాఖ కార్యాలయంలో వైయస్సార్‌సీపీ పార్టీ ఏర్పాటుచేసిన వైయస్సార్ ఆసరా పథకం 4వ విడత భారీ బహిరంగ సభ విజయవంతమైందని పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉదయగిరి నయోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ముందుగా ఉదయగిరి చేరుకుని చేజర్ల సుబ్బారెడ్డి నివాసంలో ఆయనతో కలిసి సమావేశం నిర్వహించారు. అనంతరం వారుఇద్దరూ పార్టీ కార్యాకర్తలతో, అభిమానులతో మూలే వినయ్‌రెడ్డితో కలిసి పాదయాత్రగా సభాప్రాంగణానికి చేరుకున్నారు. ఆసరా పథకం కొరకు హాజరైన మహిళలు భారీ ఎత్తున రాజగోపాల్‌రెడ్డికి హారతులు పడుతూ, పూలు చల్లుతూ హర్షధ్వానాల మధ్య ఘనంగా స్వాగతంపలికారు. బహిరంగ సభకు హాజరైన మహిళలను ఉద్దేశించి మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి మాట్లాడుతూ పాదయాత్రలో జగనన్న మహిళల అభ్యున్నతి కోసం, ఆర్థిక అభివృద్ధి కోసం ఇచ్చిన మాట ప్రకారం నాలుగు విడతల్లో వాళ్ల రుణాలను తీర్చాడని, మాట ఇచ్చి మడమ తిప్పకుండా అక్కచెల్లెమ్మల కళ్లలో ఆనందం కోసం మాటకు కట్టుబడి ఉన్నాడని తెలిపారు. ఇచ్చిన మాటే కాకుండా ప్రజల అవసరాలను బట్టి వారి సంక్షేమం కొరకు ఎన్నో మహత్తర కార్యక్రమాలు చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిదేనన్నారు. అనంతరం సభకు ముఖ్య అతిధిగా విచ్చేసిన మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఆసరా పథకం వల్ల మహిళల సాధికారత మరింత మెరుగుపడి గ్రామీణ, పట్టణ ప్రాంతాల సహాయ సంఘాలు, పేద మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకున్నారని తెలిపారు. జగనన్న ముఖ్యమంత్రి కాగానే మహిళలను రుణవిముక్తలను చేయడానికి 2019కి ముందు 7.98లక్షల మహిళా సంఘాల్లోని 78.94లక్షల అక్కచెల్లెమ్మలకు 25.571కోట్ల రూపాయలను ఇప్పటివరకు చెల్లించారని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను వినియోగించుకుని మహిళలు తమకుటుంబాలను ఆర్థికంగా నిలబెట్టుకోవాలన్నదే సీఎం ముఖ్యఉద్దేశమన్నారు. గత ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసమే 600అబద్దాలు చెప్పారని, చెప్పిన మాట ప్రకారం రుణమాఫీ చేయకపోవడంతో అనేక సంఘాలు ఎన్‌టిఏలోకి వెళ్లిపోయాయని ఆయన గుర్తుచేశారు. పేదల పక్షాన నిలబడే మన ముఖ్యమంత్రికి మీఅండదండలు, ఆశీస్సులు అందజేయాల్సిన సమయం వచ్చిందని తెలిపారు. పేదప్రజల పక్షాన నిలబడే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని మరళా ముఖ్యమంత్రిగాగెలిపించుకుంటే పథకాలన్నీ సక్రమంగా మీ చెంతకు చేరుతాయని, తాత్కాలిక ప్రలోభాలకు లోబడి ఎవ్వరూ మోసపోవద్దని ముఖ్యంగా అక్కచెల్లెమ్మలకు గుర్తుచేస్తున్నామన్నారు. ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు మేకపాటి కుటుంబాన్ని ఆదరించినంతగా ఎవ్వరినీ ఆదరించలేదని, అందుకు మేము ఇక్కడవారిమైయుండి, ఇక్కడపరిస్థితులు తెలుసుకున్న వారిమై విద్యయొక్క ముఖ్యఉద్దేశాన్ని, రైతులకు నీటి సదుపాయాన్ని కల్పించామని అందుకు గుర్తుగా నేడు ఉదయగిరిలో నేడు వ్యవసాయ యూనివర్సిటీ నెలకొందని తెలిపారు. విద్యకు ప్రథమ పీట వేసిన మేకపాటి కుటుంబం అందుకు అనుగుణంగా సొంతనిధులతో ఎన్నో పాఠశాలలు, కళాశాలలను నిర్మించిందని తెలిపారు. నందవరం నుండి ఉదయగిరి వరకు, వింజమూరు నుండి నెల్లూరు పాలెం వరకు, కలిగిరి నుండి సంఘం వరకు రోడ్డు పరిస్థితులు గమనించి తమ సొంత నిధులు ఉపయోగించి ప్రభుత్వ సహాయసహకారాలతో ఉదయగిరి నియోజకవర్గ ప్రజల కొరకు రోడ్డు నిర్మాణపనులు ప్రారంభించామని తెలిపారు. ఆసరా కార్యక్రమ సభకు మహిళలు ఇంతపెద్దఎత్తున పాల్గొనడం చూస్తుంటే ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అనే నన్ను, నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని బంపర్ మెజారిటీతో గెలిపిస్తారనే నమ్మకం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మూలే వినయ్‌రెడ్డి, మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి, వైసీపీ నాయకులు పాముల రమణయ్య, గాజుల తాజుద్దీన్, కోఆప్షన్ మెంబర్ సుభానీ, సీజీ సలీం, మట్ల రామయ్య, మట్ల లక్ష్మయ్య, మట్ల శాంతి, మైనార్టీ సభ్యులు జి.ఎస్‌దాని, ముర్తుజా, అక్కి భాస్కర్‌రెడ్డి, ఎంపీటీఈ గొల్లపల్లి తిరుపతి, మాజీ వైఎస్ఎంపీపీ బాలినేని శ్రీనివాస్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ ఉప్పుటూరి హరి, పాముల రమణయ్య, ఎంపీడీవో డి.ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గస్థాయిలో టాలెంట్ టెస్ట్‌లో ఠాగూర్ విద్యార్థుల ప్రతిభ



**అనుమసముద్రంపేట, జనవరి31, ప్రభాతవార్త :** అపుస్మా ఆధ్వర్యంలో ఎంఎంటిఎస్‌సి స్టేజ్-2 నియోజకవర్గస్థాయి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో ఏఎస్‌పేట ఠాగూర్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. ఈమేరకు ఏఎస్‌పేట లోని ఠాగూరు పాఠశాల విద్యార్థులు కె.మోహన్‌నరేంద్ర ప్రథమస్థానం, వి.యషిత 5వస్థానం ను ఆత్మకూరు నియోజకవర్గ స్థాయిలో సాధించారన్నారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆత్మకూరు సిఐ వేణు, ఆత్మకూరు ఎంఇఒ నజీర్‌బాషా, ఆత్మకూరు ఎంవిఐ రాములు , ఆత్మకూరు ఎంపిపి కేతా వేణుగోపాల్‌రెడ్డి, వివిధ పాఠశాలల కరస్పాండెంట్‌లు పాల్గొని అభినందించారు. ఈమేరకు ఠాగూరు పాఠశాల లో నియోజకవర్గ స్థాయిలో జరిగిన టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనపరచిన వారికి అభినందన సభ ఏర ఆపటు చేసి ప్రథమ, 5వ స్థానం పొందిన విద్యార్థులను కరస్పాండెంట్ సి.హెచ్. వెంకటరమణారెడ్డి, డైరెక్టర్ కె.దొరస్వామిరెడ్డి , ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన మాజీ డివిఎమ్‌సి కొప్పాల రాఘు



**నెల్లూరు అర్బన్, జనవరి31, ప్రభాతవార్త :** రాజవోలు గ్రామం సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లిన రఘు, నెల్లూరు జిల్లా వ్యాప్తంగా మీ గ్రామానికి దళిత ఆత్మబంధువు యాత్ర కార్యక్రమాన్ని చేపడుతున్న జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యుడు, యాత్ర కన్వీనర్ కొప్పాల రఘు ఏఎస్‌పేట మండలం రాజవోలు గ్రామ సభలో వారి దృష్టికి వచ్చిన ప్రధానమైన సమస్యలను స్వీకరించి ఆయన బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి రాజవోలు గ్రామానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో ఉన్న ప్రధాన సమస్యలను వారి దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా కొప్పాల రఘు మాట్లాడుతూ 50మంది ఎస్టీ యానాదులకు జగనన్న ఇండ్ల స్థలాలు మంజూరుచేసినా ఇంతవరకు వారికి పట్టాలు మంజూరు చేయలేదని, కాలనీలో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సిసి రోడ్లు, త్రాగునీరు, ఇప్పటికీ ఆధారం మ్యాపింగ్ లేక రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇండ్లస్థలాలు, గృహనిర్మాణానికి సంబంధించిన పథకాలు కూడా అందలేదని తెలిపారు. అంతేకాకుండా స్థానిక అగ్రకులాల వారు పైభాగాన నివాస ప్రాంతాల నుండి కాలువలేని కారణంగా మలమూత్రాలు నేరుగా గిరిజన కాలనీలో నిలిచి దుర్వాసన వస్తుందని ఆ మురుగు వాసనకు ఆ కాలనీలోని పిల్లలు, పెద్దలకు అనారోగ్యాల భారిన పడకుండా గిరిజన కాలనీవాసులకు నూతన కాలువలతోపాటు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా ఎస్సీ కాలనీలో సంవత్సరాలు తరబడి సిసిరోడ్లు లేని కారణంగా పాములు, తేళ్లు, సంచరిస్తున్నాయని వారికి త్రాగునీటి అవసరాలకు మినీ వాటర్ ట్యాంక్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. నెల్లూరు జిల్లా ఐటీడీఏ కార్యాలయం వారి ద్వారా ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి గిరిజనుల ఆధార్ కార్డుల మ్యాపింగ్ చేయాలని, యుద్ధ ప్రాతిపథకన పరిష్కరించేలా చర్యలు చేపట్టలన్నారు. ఈ విషయాలు విన్న కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఎప్పటికప్పుడు అన్నిటిఈన పరిశీలించి చర్యల చేపట్టి ఆ గ్రామ ఎస్సీ, ఎస్టీ, ప్రజలకు న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత ఆత్మబంధువు యాత్ర కార్యనిర్వహక మానిటరింగ్ కమిటీ సభ్యులు నైటం విజయ్‌కుమార్, శ్రీనివాసులు, జొన్నవాద రామయ్య, వీరాతాటి వెంకటేశ్వర్లు, మహిళా విభాగం నాయకులు నూలు అంకమ్మ, రాజేష్, యశోదమ్మ, అరవ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందుపూరు కుటుంబాన్ని పరామర్శించిన కావ్య కృష్ణారెడ్డి



**బిట్రగుంట, జనవరి 31 ప్రభాతవార్త** బోగోలు మండలం కోవూరుపల్లి గ్రామంలో ఇందుపూరు విష్ణువర్ధన్‌రెడ్డి కుటుంబాన్ని బుధవారం కావలి నియోజకవర్గ టిడిపి నేత కావ్య కృష్ణారెడ్డి పరామర్శించారు. టిడిపి మండల మాజీ అధ్యక్షుడు స్వర్గీయ ఇందుపూరు ధనుంజయరెడ్డి కుమారుడు విష్ణువర్ధన్‌రెడ్డి ఇటీవల అకాల మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా వుండటామని అన్ని విధాల ఆదుకుంటామరి భరోసా కల్పించారు. ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి లేళ్ళపల్లి సుధీర్‌కుమార్, గ్రామ టిడిపి నేతలు పాల్గొన్నారు.

## పెంచలయ్య ఉత్తరక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రామిరెడ్డి



**బిట్రగుంట, జనవరి 31 ప్రభాతవార్త** బోగోలు మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్, సీనియర్ వైసిపి నేత తూపిరి పెంచలయ్య ఉత్తరక్రియలలో బుధవారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. పెంచలయ్య చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులతో కలిసి తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ కుటుంబానికి అండగా వుంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్, నాగులవరం సొసైటీ అధ్యక్షులు సుంకే మాల్యాద్రినాయుడు, నియోజకవర్గంలోని పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు.

## బోగోలు మాజీ సర్పంచ్ ఉత్తరక్రియల్లో పాల్గొన్న కావ్య కృష్ణారెడ్డి



**బిట్రగుంట, జనవరి 31 ప్రభాతవార్త** బోగోలు మాజీ సర్పంచ్, సీనియర్ వైసిపి నేత టి.పెంచలయ్య ఉత్తరక్రియలలో బుధవారం నియోజకవర్గ టిడిపి నేత కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. పెంచలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఆయన వెంట మాజీ ఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఎల్.సుధీర్‌కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేసిన రత్నమ్మ ఫౌండేషన్



**కావలి రూరల్, జనవరి 31 ప్రభాతవార్త** బి.వి.రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు, విశ్రాంత అధ్యాపకులు యం.వి.ప్రసాదరావు ఆధ్వర్యంలో ఆయన సతీమణి విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు స్వర్గీయ బి.వి.రత్నమ్మ పేరు మీద ఇటీవల 10వ తరగతి విద్యార్థులకు గణితంకు సంబంధించిన టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో విజేతలైన విద్యార్థులకు బుధవారం కావలి వెంగళరావునగర్‌లోని విశ్వశాంతి పాఠశాలలో బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి షేక్ ఖాదర్‌బాషా, విశ్వశాంతి పాఠశాల రమణయ్యలు ముఖ్యఅతిధులుగా పాల్గొని మాట్లాడారు. యం.వి.ప్రసాదరావు సతీమణి స్వర్గీయ బి.వి.రత్నమ్మ గణిత ఉపాధ్యాయురాలుగా మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. ఆమె పేరు మీద ఇటువంటి కార్యక్రమాలు భర్త ప్రసాదరావు నిర్వహించడం చాలా సంతోషంగా వుందని తెలిపారు. ఇటువంటి పరీక్ష వల్ల రానున్న 10వ తరగతి పరీక్షలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం ప్రసాదరావు మాట్లాడుతూ మాకు సహకరించిన పాఠశాల యాజమాన్యంకు, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్‌బి, జి.కళ్యాణి, వై.రఘునందనరావు, జెవివి శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు దోమతెరలు పంపిణీ చేసిన హ్యాపీ సేవా సంస్థ



**కావలి రూరల్, జనవరి 31 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని కాలేరిగుంట గిరిజనులకు బుధవారం హ్యాపీ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా ఆధ్వర్యంలో దోమతెరలు, బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఘనీబాషా మాట్లాడుతూ నాకు మంచి సుపరిచితుడు కావలి వెంగళరావునగర్‌కు చెందిన షేక్ మస్తాన్(బుజ్జయ్య), గౌసియాల 42వ పెళ్లి రోజు సందర్భంగా వారి కుమార్తె షేక్ దిల్షాద్, కుమారులు షేక్ నౌషాద్, షేక్ నిషాద్‌ల సహకారంతో గిరిజనులకు దోమతెరలు, బిర్యానీ ప్యాకెట్లు అందజేయడం చాలా సంతోషంగా వుందని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా దాతల సహకారంతో దోమతెరలు సేకరించి నిరుపేదలకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. దాతలు ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లోక్‌అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి, హ్యాపీ సేవా సంస్థ సలహాదారులు చేవూరు ప్రభయ్య, షేక్ చాంద్‌బాషా, గౌస్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్లకొండూరులో గ్రామసభ



**మనుబోలు, జనవరి 31, ప్రభాతవార్త** మండలంలోని బండేపల్లి రెవెన్యూ రీసర్వే పూర్తయిన సందర్భంగా బుధవారం ఎడ్లకొండూరు సచివాలయంలో తహశీల్దార్ శివకృష్ణ రైతులతో బుధవారం గ్రామ సభ నిర్వహించారు. ఉప సర్పంచ్ ఆవుల తులసిరామ్ ఆధ్వర్యంలో రైతులు ఈ గ్రామ సభలో పాల్గొన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి రైతులకు అన్ని విధాలుగా సహకరించారని మంత్రికి ధన్యవాదాలు చెప్పారు. పై కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీను, రీసర్వే డీటీ శివ, సచివాలయం సర్వేయర్ రాజా, వీఆర్‌ఏ, సోషల్ మీడియా ఇన్‌ఛార్జీ గుంజి రమేష్, వైకాపా యువనేత జగదీష్ యాదవ్, సచివాలయ కన్వీనర్ బండిపూడి సురేష్, రైతులు గుండుబోయిన వెంకయ్య, ప్రసాద్ నాయుడు, దశయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని దళిత నాయకుడు పాదయాత్ర



**మనుబోలు, జనవరి 31, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి తడా టూ తిరుమల పాదయానరత చేస్తున్న చింతల అశోక్‌కుమార్ బుధవారం సాయంత్రం మనుబోలు చేరుకున్నాడు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వర్యులు, రాష్ట్ర టీడీపీ ప్యాలెట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆయనను సాదరణంగా ఆహ్వానిస్తూ పూలమాలవేసిశాలువా కప్పి సత్కరించారు. ఈసందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ రెండు నెలల కీలక సమయంలో అశోక్ చేస్తున్న పాదయాత్ర మంచి సందేహం ఇస్తుందని చెప్పారు. నెల్లూరు రూరల్ మండలం కోడూరుపాడుకు చెందిన చింతల అశోక్ 1200 కిలోమీటర్లు పాదయాత్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు కావాలన్న ఆశయంతో చివరి దశకు చేరుకుందని, ఇలా పాదయాత్ర చేయడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్రం భవిష్యత్తు బాగుండాలని అశోక్ పాదయాత్ర చేయడం చాలా సంతోషమన్నారు. రాష్ట్రంలో రైతులు, వ్యవసాయ కూలీలు పెట్టుబడులు లేక పరిశ్రమలు లేక, ఉద్యోగాలు లేక ఉపాధి కోల్పోయి రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని అన్నారు. అనంతరం పాదయాత్ర నిర్వహిస్తున్న చింతల అశోక్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయం, చంద్రన్న ఆశయం లక్ష్యంగా తన పాదయాత్రను నిర్వహించినట్లు చెప్పారు. అందరూ సమన్యాయం చేసే విధంగా రాజ్యాంగం చేశాడని, ఇప్పుడు రాష్ట్రాన్ని పాలిస్తున్న ముఖ్యమంత్రి సిస్టంను నాశనం చేశాడని విమర్శించారు. నాలుగు సంవత్సరాల పది నెలలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన రాష్ట్రాన్ని అంధకారంలో నెట్టిందని విమర్శించారు. నా పాదయాత్రకుస్ఫూర్తి, స్పందన సోమిరెడ్డి అని కొనియాడారు. రాబోవు ఎన్నికల్లో టీడీపీ గెలిచి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మంత్రి అవుతాడని అశోక్ ధీమా వ్యక్తం చేశారు. 40 ఏళ్లుగా టీడీపీలో ఉన్న గొప్ప నాయకులు చంద్రమోహన్ అని కితాబునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముందుగా అశోక్ కుమార్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి అభినందించారు. పార్టీ నాయకులు, అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి, పచ్చిపాల రామిరెడ్డి, కలికి రమేష్‌రెడ్డి, కరియావుల మధునాయుడు, సూరిశెట్టి నాగేశ్వరరావు, కలికి వేణుగోపాల్‌రెడ్డి, మేదరమెట్ల హనుమంతునాయుడు, తుమ్మలచర్ల ఆంజనేయులు, ప్రభాకర్, అశోక్, నన్నూరు నరసయ్య, సర్వేపల్లి శాలివాహన సంఘ అధ్యక్షులు చల్లగిరి ప్రసాద్, కలికి సుదీర్‌రెడ్డి, రేవంత్, పి.సురేష్, వినోద్, చింతల వెంకటేశ్వర్లు, పుట్టా మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## బాట ఆక్రమణతో పైరుకునోచుకోని పొలం బావురుమంటున్న రైతు



జలదంకి, జనవరి31, ప్రభాతవార్తః తాతలు తండ్రులనుంచి వున్న భాటను ప్రక్కపొలం మహిళ ఆక్రమించి తన పొలానికి దారిలేకుండా చేయడంతో పైరుకు నోచుకోక బీడుగ మారివుంది. పాపం బాదిత ఆరైతు బావురుమంటు తనకు న్యాయంచేయాలని అదికారులను వేడుకుంటున్నాడు. జలదంకి మండలం కొత్తపాళెం గ్రామానికి చెందిన గునపాటి మాలకొండారెడ్డికి గ్రామ సర్వేనంబర్ 187బార్1లో 1.40సెంట్ల భూమి వారసత్వంగ సంక్రమించింది. ఎప్పటినుంచో ఆపొలాన్ని సాగుచేసుకుంటు జీవనం సాగిస్తున్నాడు. అయితే ప్రక్కపొలానికి చెందిన మహిళ వున్న బాటను ఆక్రమించి తనను ఇబ్బందులకు గురిచేస్తుందని ఆవేదనవ్యక్తం చేశాడు. ఫలితంగ పొలంలో సేద్యపు పనులు చేసే మార్గంలేక బీడుగ వదిలేయాల్సిన దుస్తుతి ఏర్పడిందని విచారం వ్యక్తంచేశాడు. ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో చుట్టుప్రక్కల పొలాలవారు తమ పొలాలలో పైర్లు వేసుకొని సాగుచేసుకుంటుంటే తాను గత్యంతరం లేక వదలివేయాల్సి వచ్చిందని బోరుమన్నాడు. బాట వదలమని ఎంత ప్రాదేయపడినా అమె కనికరించక బెదిరింపులకు దిగుతుందని అన్నాడు. వ్యవసాయం మీద ఆదారపడి జీవించడం తప్ప వేరే మార్గంలేక చేతులు ముడుచుకొని వుంటున్నామని విచారం వ్యక్తంచేశాడు..చేసేదిలేక అదికారులకు విన్నవించి న్యాయంచేయమని వేడుకున్నామని అయితే రాజకీయ పలుకుబడివున్న ఆమె సమస్యను పక్కదోవ పట్టిస్తుందని ఆరోపించాడు. ఉన్నతాదికారులకు స్పందించి తనదీన స్తితిని గుర్తించి ఆక్రమణను తొలగించి తనకు బాట చూపించాలని రైతు మాలకొండారెడ్డి విజ్ఞప్తిచేస్తున్నాడు.

## పేదలకు దుప్పట్ల పంపిణి



**జలదంకి, జనవరి31, ప్రభాతవార్తః** సేవే లక్ష్యంగ ఏర్పాటైన శ్రీసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆద్వార్యంలో జలదంకి పంచాయతీ పరిదిలోని నెహ్రూనగర్ గిరిజన కాలనీలో బుదవారం దుప్పట్లు పంపిణీచేశారు. కార్యక్రమానికి హాజరైన బి.జె.పి యువమోర్చ రాష్ట్ర ఉపాద్యక్షుడు వడ్డే శ్రీనాద్‌రెడ్డితన చేతులమీదుగ అందజేశాడు. నిరంతరం సేవాతత్పరతతో ముందుకెళుతున్న ట్రస్ట్ సేవలను ఈసందర్బంగ శ్రీనాద్‌రెడ్డి కొనియాడారు. ట్రస్ట్ అద్యక్షురాలు పొన్నగంటి మాదవి మాట్లాడుతు ప్రవాస భారతీయులు శ్రీనివాసుల సాయంతో ఈకార్యక్రమం చేపట్టామని వెల్లడించారు. కార్యక్రమంలో మండల బిజెపి ప్రధానకార్యదర్శి ముడి కిషోర్‌రెడ్డి, చారిటబుల్ నిర్వాహకులు అళహరి పద్మావతి, తొట్టెంపూడి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పనులు మరింత వేగవంతం కావాలి



**కోవూరు, జనవరి 31ప్రభాతవార్త :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులు మరింత వేగవంతం కావాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఈ పనులకు సంబంధించి ఉపాధి హామీ పనులపై ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలు తప్పనిసరిగా ఉండాలన్నారు. అదేవిధంగా జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం చేసుకుంటున్న లబ్ధిదారులకు ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రావాల్సిన నిధులను సకాలంలో అందించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అనంతరం జరుగుతున్న పనులపై గ్రామాల వారీగా సమీక్షించారు. ఈ సమీక్షలో ఏపీవో సుబ్బారావు, తదితరులు ఉన్నారు.

## దేవాలయ నిర్మాణానికి రాధన్న రూ. 50 వేలు వితరణ



**కోవూరు, జనవరి 31ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని పాడేరు గ్రామంలో నిర్మిస్తున్న మాతా పరమేశ్వరి దేవాలయ నిర్మాణానికి సంబంధించి బుధవారం కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి ఆలయ నిర్వాహకులకు రూ. 50 వేలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రాధాకృష్ణారెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో చేజర్ల గ్రామ రెవెన్యూ అధికారి ప్రసాద్, ఆంజనేయులు, శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జున, వంశీలు ఉన్నారు.

## బడి బయట పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



**కోవూరు, జనవరి 31ప్రభాతవార్త :** బడి ఈడు కలిగి బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించేలా ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ప్రత్యామ్నాయ పాఠశాలల సమన్వయకర్త సుబ్రహ్మణ్యం అన్నారు. కోవూరులోని మండల విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం దీనికి సంబంధించి సీఆర్‌పీలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు మండలంలో 836 మంది డ్రాప్ అవుట్స్ ఉన్నారని, వారిని గుర్తించి బడిలో చేర్పించేలా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు , పాఠశాల కమిటీ చైర్మన్ , మహిళా పోలీస్ ఒక కమిటీగా ఏర్పాటై బడి బయట పిల్లలపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా డ్రాప్ అవుట్స్‌కు సంబంధించిన ప్రత్యేక రిజిస్టర్ ఏర్పాటు చేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నెల ఒకసారి డ్రాప్ అవుట్స్ నివేదికను మండల ప్రాథమిక విద్యావనరుల కేంద్రానికి పంపించేలా చూడాలన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో తల్లిదండ్రులు కూడా తమ బిడ్డలను పాఠశాలకు పంపించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో మండల విద్యాశాఖ అధికారి -2 వై. చెంచులక్ష్మమ్మ, సీఆర్‌పీలు ఉన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థులు నైపుణ్యాలను మరింత పెంపొందించుకోవాలి



**కోవూరు, జనవరి 31ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా తమ నైపుణ్యాలను మరింత పెంపొందించుకునే దిశగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం చివరి సంవత్సరం సీఎస్ఈ విద్యార్థులకు జీవీఎన్ టెక్నాలజీ హైదరాబాద్ వారిచే ప్రాజెక్టులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జావిన్ టెక్నాలజీ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. జహీర్ అహ్మద్ మాట్లాడుతూ ప్రాజెక్టు రూపకల్పనలో సీఎస్ఈ విద్యార్థులు ప్రత్యేక దృష్టి పెటాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను మరింత వెలికి తీసేందుకు ఇటువంటి సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ వి. గాయత్రి, సమన్వయకర్త డాక్టర్ ఆర్. రజని, తదితరులు ఉన్నారు.

## రమణమ్మ నేత్రదానం



**కోవూరు, జనవరి 31 పభాతవార్త :** కోవూరుకు చెందిన సీనియర్ ఆర్ఎస్ఎస్ నాయకుడు పేరిశెట్ల రమణయ్య మాతృమూర్తి రమణమ్మ బుధవారం మృతిచెందారు. ఈ మేరకు కుటుంబ సభ్యుల అంగీకారంతో సుభాష్ సేవా సంఘం ఆధ్వర్యంలో నెల్లూరు అంధత్వ నివారణ సంస్థ సహకారంతో రమణమ్మ రెండు నేత్రాలను సేకరించి సంస్థకు అందజేశారు. ఈ సందర్భంగా రమణయ్యకు ధృవీకరణ పత్రాలను టెక్నీషియన్ లాలేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సుభాష్ సేవా సంఘం అధ్యక్షుడు సురేష్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## దోమల నివారణకుఫాగింగ్



**కోవూరు, జనవరి 31ప్రభాతవార్త :** కోవూరు మండలం చెర్లోపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం పంచాయతీ కార్యదర్శి హేమలత ఆధ్వర్యంలో దోమల నివారణకు గానూ ఫాగింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలు చెత్తాచెదారాలను కాలువలో ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త కుండీలను ఉపయోగించుకోవాలన్నారు. కేవలం పరిసరాల అపరిశుభ్రత కారణంగానే దోమల ఉధృతి ఎక్కువగా ఉందని, ఎంపీడీవో సూచనల మేరకు ఫాగింగ్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.

## ఎఫ్‌పిపిసిఏల పేరుతో విద్యుత్ భారాన్ని మోపొద్దు

**నెల్లూరు జనవరి 31, ప్రభాతవార్త-వైద్యం** సర్దుబాటు, ట్రూఅప్, ఎఫ్‌పిపిసిఏల అనే రకరకాలపేర్లతో విద్యుత్ వినియోగదారులపై విద్యుత్ చార్జీలభారాన్ని మోపొద్దని భారతీయ జనతా పార్టీ నమామి గంగే రాష్ట్రప్రముఖ్ మిడితల రమేష్ విద్యుత్ ఎస్ఈ వి విజయన్‌కి బుధవారం వినతిపత్రాన్ని అందచేశాడు. నగరంలోని విద్యుత్‌భవన్‌లో రమేష్ విలేఖరులతో మాట్లాడుతూ వార్షిక ఆదాయ అవసరాల నివేదికపేరుతో ప్రజాభిప్రాయసేకరణ వర్చువల్‌గా నిర్వహిస్తున్నారన్నాడు. రాష్ట్రప్రభుత్వం విద్యుత్‌చార్జీలు పెంచడం లేదంటూనే వినియోగదారులపై ట్రూఅప్, ఎఫ్‌పిపిసిఏల పేరుతో గతమూడేళ్ళుగా అదనపు చార్జీలు వేస్తూ ప్రజలపై భారాన్ని మోపుతున్నారని ఆయన ఆరోపించాడు. ప్రస్తుతం 2024-25 సంవత్సరానికి డిస్కంలు సమర్పించిన వార్షిక అవసరాల నివేదికపై ప్రజాభిప్రాయ సేకరణ ఒక బూటకమన్నాడు. అధిక ధరలకు కొనుగోలుచేసిన విద్యుత్‌భారాన్ని రాష్ట్రప్రభుత్వమే భరించాలని ఆయన డిమాండ్ చేశాడు. వైసీపీ ప్రభుత్వం విద్యుత్‌చార్జీలు పెంచం అని, ఎన్నికలకు మునుపు వాగ్ధానం చేసిందన్నాడు. వాస్తవరూపంలో వినియోగదారులపై భారం విదిస్తున్నారన్నాడు. రానున్న నెలలకు అదనపు భారాన్ని భాదేందుకు విద్యుత్‌సంస్థలు సిద్ధమైనాయని రమేష్ వివరించాడు. ఏపీఈఆర్‌సీ కొనుగోలు చేసే విద్యుత్‌లో అదనపు భారాన్ని ప్రభుత్వ ఖజానా నుండి వసూలు చేసుకోవాలని, ట్రూఅప్‌చార్జీల పేరుతో వినియోగదారుడిపై భారం మోపొద్దని ఆయన హెచ్చరించాడు.

## పకృతి వ్యవసాయం ద్వారా మంచి ఆరోగ్యకరమైన పంటలు

**తూమాయి(రాపూరు), జనవరి31ప్రభాతవార్త** రైతులు పురుగుమందులు లేని పకృతి వ్యవసాయం చేయడం ద్వారా మంచి ఆరోగ్యకరమైన రసాయినాలులేని పంటలను దిగుబడిగా పొందవచ్చని జిల్లా సేంద్రియ వ్యవసాయం జడ్.బి.ఎన్.ఎఫ్ డిపియం మాలకోండయ్య తెలిపారు. బుదవారం రాపూరు మండలంలోని తూమాయి గ్రామంలో పకృతి వ్యవసాయం ఐసిఆర్‌పి పులగల సుధాకర్‌ఆధ్వర్యంలో జరుగుతున్న ఎటియం మోడల్ పంటలను ఆయన పరిశీలించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో కెల్లాఇక్కడ ఆదర్శవంతంగా పురుగుమందులు లేని పకృతి వ్యవసాయం జరుగుతున్నట్లు ఐసిఆర్‌పి పులగల సుధాకర్‌నుఅభినందించారు. ఈ సందర్బంగా ఇక్కడ సాగు చేస్తున్న పంటలకు ఎటువంటి ఎరువులు వాడుతున్నారు. పంట దిగుబడి ఎలా వుంది అన్న విషయాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట పలువురు పకృతి వ్యవసాయం సిబ్బంది, స్థానిక రైతులు వున్నారు.

## చౌక దుకాణదారులు సమయ పాలన పాటించాలి

**రాపూరు, జనవరి31ప్రభాతవార్త** మండలంలోని చౌక దుకాణదారులు తప్పని సరిగా సమయపాలన పాటించాలని రాపూరు డిప్యూటీ తహశిల్దార్ సురేఖ కోరారు. బుధవారం రాపూరు మండల సమావేశ మందిరంలో మండలంలోని చౌకదుకాణదారులతోఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా డిటి మాట్లాడుతూ షాపులు ఉదయం 7 గంటలకు ఓపెన్‌చేసి ఒక్క రోజుకు 200 కార్డులకు సరకులు పంపిణీ చేయాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సరకులు సరైన సమయంలోనే అందజేయాలన్నారు. చౌక దుకాణాలకు ఎటువంటి ఇబ్బందులు వున్నా తమ దృష్టికి తీసుకువస్తేవాటిని డిఎస్‌ఓ దృష్టికి తీసుకువెల్లి పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో సినియర్ సహాయకుడు హరిబాబు, మండల రెవెన్యూ ఇనస్పెక్టర్ సతీష్ కుమార్, మండలంలోని రేషన్ దుకాణాల డీలర్లు వున్నారు.

## పేద విద్యార్థుల ఉన్నత విద్యే లక్ష్యం



**నెల్లూరు రూరల్, జనవరి 31, ప్రభాతవార్త** బీవీ నగర్‌లోని కేఎన్ఆర్ నగర పాలక ప్రాథమికోన్నత పాఠశాలలో 280 మంది విద్యార్థులకు, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ట్యాబ్స్‌ను రూరల్ వైసీపీ ఇన్‌ఛార్జ్, ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా అత్యుత్తమ సౌకర్యాలతో తీర్చిదిద్ది, ప్రతి పేద విద్యార్థికి ఉత్తమ విద్య అందాలన్న లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారన్నారు. పేదరిక నిర్మూలన విద్యతోనే సాధ్యమని జగన్‌మోహన్‌రెడ్డి బలంగా విశ్వశిస్తున్నారని ఆ క్రమంలోనే ఇలాంటి బృహత్తర కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం విద్యపై ఇంత చొరవ తీసుకొని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి నుండి పిల్లలకు కావాల్సిన బుక్స్, యూనిఫామ్స్, షూస్, ఐడీ కార్డ్స్ పంపిణీ చేసిన దాఖలాలు లేవని అన్నారు. అదే విధంగా విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యం మెరుగుపరిచేందుకు బైజ్యూస్ సంస్థ ద్వారా ఆన్‌లైన్ తరగతులు నిర్వహించి సీఎం జగన్ భావితరాలకు బంగారు బాట వేస్తున్నాడని అన్నారు. ఆయన ఆలోచనా విధానం ప్రతి ఒక్కరిని ఆలోచింపచేస్తుందని ఇలాంటి నాయకుడు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాడని ఆదాల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పోట్లూరి స్రవంతి, విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ ప్రకాష్, అధికారులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఈఈ డ్రైన్స్ కార్యాలయంలో ప్రారంభించిన ఒక్కడే ఒంటరిగా



**నెల్లూరు జనవరి 31, ప్రభాతవార్త-వైద్యం** రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒక్కడే ఒంటరిగా కార్యక్రమాన్ని బుధవారం నగరంలోని ఈఈ డ్రైన్స్ కార్యాలయం నుండి ప్రారంభించాడు. ఈ సందర్భంగా ఆ కార్యాలయంలో ప్రతిఒక్కరి పలు కరిస్తూ, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నేను తెలుగుదేశం పార్టీ నుండి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తునని, టీడీపీ సైకిల్ మీఓటును వేసి తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని వారిని శ్రీధర్‌రెడ్డి కోరాడు.

## జగన్ నియంతృత్వపాలనకు చరమగీతం పాడేందుకు సిద్ధం



**నెల్లూరు జనవరి 31, ప్రభాతవార్త-వైద్యం** జగన్ నియంతృత్వపాలనతో విసిగిపోయిన ప్రజలు ఆపార్టీకి చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నాడు. బుధవారం నగరంలోని 47, 51వ డివిజను పరిధిలోని చిన్నబజారు, గిడ్డంగివీధి, కనకమహల్‌సెంటర్ నుండి బోసుబొమ్మ మధ్యలో ఉన్న ప్రతి దుకాణానికి వెళ్ళి బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీలో భాగంగా టీడీపీ మినీ మేనిఫెస్టో కరపత్రాలను అందచేస్తూ ఈసారి టీడీపీకి మద్ధతు తెలిపాలని నారాయణ దుకాణ యజమానులను కోరాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా నేత ప్రజలవద్దకు వెళ్ళి ఓటును అభ్యర్థిస్తారని, నగరంలో మాత్రం అలాలేదని, ప్రజలవద్దకు వెళుతుంటే వారే టీడీపీకి మద్దతు ఇచ్చేందుకు వారుసిద్ధంగా ఉన్నారన్నాడు. దీనిని బట్టిచూస్తే వైసీపీ అరాచకాలు, వారిఒత్తిడితో అధికారులతీరు ఘోరంగా ఉందని ఆయన అన్నాడు. వ్యాపారాలు చేసుకునేవారు సైతం వారివల్ల ఇబ్బందులు పడుతున్నారని వివరించాడు. ఇది అన్యాయం అనిప్రశ్నిస్తే వారిపై కేసులుపెట్టడం దారుణమన్నాడు. గతంలో టీడీపీ పాలనే ప్రజలు నేడు గుర్తుచేసుకుంటున్నారన్నాడు. ప్రజాధరణతో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఖచ్చితంగా టీడీపీ అత్యదిక సీట్లు మెజార్టీతో ప్రభుత్వం ఏర్పడుతుందని, చంద్రబాబు సారధ్యంలో సుపరిపాలనను ప్రజలకు అందిస్తానమని నారాయణ చెప్పాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ విజేతరెడ్డి, ప్రశాంత్, వాసు, రాజేష్, సదేష్‌హ, బున్ని, భాస్కర్, నన్నేసాహెబ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీధర్‌కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన పొంగూరు



**నెల్లూరు జనవరి 31, ప్రభాతవార్త-వైద్యం** దివంగతనేత, మాజీఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ నాయకుడు ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా నగరంలోని ఉస్మాన్‌సాహెబ్‌పేటలో ఉన్న ఆయన నివాసంలో కృష్ణారెడ్డి చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించాడు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ శ్రీధర్‌కృష్ణారెడ్డి ప్రజల ఆదరణ ఉన్నవ్యక్తి అని కొనియాడాడు. 2014 నుండి 2019వరకు నేను ఆయన చాలా సన్నిహితంగా ఉండేవాళ్ళమని గుర్తుచేశాడు. నాకు తెలిసి ఆయన ఎవరితోనూ విభేదాలు ఉండేవి కావని తెలిపాడు. ఆయన అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమన్నాడు. ఆయన ఆత్మకి శాంతి కలగాలని ఆభగవంతుడిని ప్రార్థించాడు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ, ఖాదర్‌బాషా, కాకర్ల తిరుమలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు జాయినింగ్ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే

**కావలి, జనవరి 31 ప్రభాతవార్త** ఇద్దరు అంగన్వాడీ టీచర్లు, నలుగురు ఆయాలకు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి జాయినింగ్ పత్రాలను అందజేశారు. బుధవారం ఎమ్మెల్యే నివాసంలో వారికి ఈ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఉద్యోగ బాధ్యతల్ని సక్రమంగా నిర్వర్తించి ఎటువంటి ఫిర్యాదులు చోటుచేసుకోకుండా ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని కోరారు.

# వాలంటర్ల ద్వారా ప్రజలను భయందోళనకు గురి చేస్తే సహించం



**బుచ్చి జనవరి 31 ప్రభాతవార్త** వాలింటర్లను సచివాలయం 1లో ఎంఎల్ఒ బెదిరిస్తున్నా డని,ప్రజలకు వైసిపి పార్టీ గురించి తెలియజేయాలని చెప్పడం సరికాదని మండల పార్టీ అద్యక్షులు ఎంవి శేషయ్య హెచ్చ రించారు.మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కోవూరు నియోజకవర్గం ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి,జనసేన సంయుక్తంగా ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. వాలిం టర్లు,సచివాలయం సిబ్బంది ప్రజల్ని మభ్య పెట్టి అధికారపార్టీకి తొత్తుగా వ్యవహారిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అధికారపార్టీ నాయకులు నగరపాలక పంచాయితీలో ఇష్టాను సారంగా వ్యవహారిస్తున్నారని విమర్శించారు. చెన్నూరురోడ్డు విస్తరణ పేరుతో భవనాలన్ని పగలగొట్టి ప్రతి ఒక్కరికి లక్షల రూపాయాలు నష్టాన్ని చవిచూశారని విమర్శించారు. హైకోర్టు కూడా కాలువలన్ని ప్రవేటు భవనాల స్దలంలో కట్టారని తీర్పు ఇచ్చారని,మున్సిఫాల్టీ వారు దీనికి నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రకరకాల కారణాలు చెప్పి పెన్షన్లు ఎత్తి వేస్తున్నారని విమర్శించారు. అనంతరం బిసి నాయకులు బత్తల హరికృ ష్ణా, వింజం రామానాయుడు మాట్లాడుతు 15 లక్షల రూపాయాలు విలువ చేసే పొలాలను 35లకు ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయించి నాయకులు లక్షల రూపాయాలు దోచుకున్నారని విమర్శిం చారు .బైపాస్‌రోడ్డులో ప్రస్తుతం నిర్మాణం చేస్తున్న సిమెంట్‌రోడ్డు నాశిరకంగా నిర్మాణం చేస్తున్నారని క్యూరింగ్ అంతంత మాత్రం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఆరోడ్డుపైన పెద్దపెద్ద వాహనాలు వెళితే రోడ్డు తప్పకుండా దెబ్బతిం టుందని అన్నారు. రకరకాలుగా ప్రజల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. అసరా కార్యక్ర మానికి పొదుపు మహిళను బెదిరించి వారిని సభకు తరలించారని ఇది మంచి పద్దతి కాదని విమర్శించారు. లేవుట్ల పేరుతో ఇరిగేషన్ కాలువలు ఆక్రమిస్తు న్నారు,డొంకలు ఆక్రమిస్తున్నారని ఆయన విమర్శిం చారు.అనంతరం జనసేన మండలాద్యక్షులు మాదవ్ మాట్లాడుతు వైసిపి అరాచాక పాలనపై టిడిపి, జనసేన పోరాటం ఉదృతం చేస్తుందని హెచ్చరించారు. బుచ్చిరెడ్డిపాళెంలో వైసిపి నాయకులు అరాచకాలకు పాలుప డుతున్నారని ప్రజల్ని రకంకాల ఇబ్బందులు పెడుతున్నారని విమర్శిం చారు. చెన్నూరురోడ్డును ద్వంసం చేశారు. ఇంటిపన్నులు ఇష్టాను సారంగా పెంచారని ప్రజలు త్వరలోనే బుద్ది చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి రైతు విభాగం అద్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, వింజం రామానాయుడు,తాళ్ల నరసిం హస్వామి, బండ్ల కొండయ్య, కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్,యూత్‌నాయకులు దశరద్‌కుమార్, కె.కిషోర్,ఇమ్మడిశెట్టి సుబ్బారావు,మైనార్టీనాయకులు ఎం.డి మొహుద్దీన్, వల్లూరు శ్రీనివాసులు, ఉసురుపాటి ప్రసాద్,చిలకాబాలకుమార్,సొల్లేటి ప్రభాకర్, జనసేన నాయకులు ప్రసాద్ పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 2 న కలువాయికి నారా భువనేశ్వరీ రాక



**కలువాయి జనవరి 31 ప్రభాతవార్త** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అద్యక్షులు నారాచంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరీ నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 2న కలువాయికి రానున్నట్లు వెంకటగిరి మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణా తెలిపారు. బుధవారం కలువాయికి వచ్చిన కురుగొండ్ల మాట్లాడుతు చంద్రబాబునాయుడ్ని అక్రమ అరెస్టు చేసిన సమయంలో తీవ్ర మనోవేదనకు గురై మృతి చెందిన కుటుంబాలవారిని భువనేశ్వరీ పరామర్శించి వారికి ఆర్దిక సహాయం అందచేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్బంగా కలువాయికి చెందిన తెలుగుదేశం పార్టీనాయకులు బొలిగెర్ల చెన్నయ్య మృతి పట్ల ఆయన కుటుం బసభ్యులను పరామర్శించనున్నట్లు కురుగొండ్ల తెలిపారు.ఆయన తో పాటు టిడిపి పార్టీ మండల కన్వీనర్ గొనుగుంట వెంకటేశ్వర్లునాయుడు,టౌన్ అద్యక్షులు చిల్లకూరు ప్రసాద్, నాయకులు కిషోర్‌రెడ్డి, చల్లా విజయ్‌బాస్క ర్‌రెడ్డి, పీర్లసోమయ్యయాదవ్,సుధాకర్‌రెడ్డి,జనసేన నాయకులు హరి,మనోహర్,నరేష్ తదితరులున్నారు.

## జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కేటాయింపుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**నెల్లూరు అర్బన్,జనవరి31,ప్రభాతవార్త** జర్నలిస్టుల ఇళ్లస్థలాలకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన నిబం ధన మేరకు త్వరితగతిన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ సంబంధిత అధికా రులకు సూచించారు.బుధవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జర్నలిస్టుల హౌసింగ్ కమిటీ 3వ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇల్లస్థలాలు కేటాయింపుకు ప్రభుత్వం అధికాక ప్రాధాన్యత ఇస్తుందిని ఈ దృష్ట్యా అర్డీవోలు ప్రత్యేక శ్రద్ధ వహించి తగు భూములు ఎంపిక చేయాలన్నారు.ఈ సమావేశంలో కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు,మస్తాన్‌రెడ్డి, మురళీ,ఆర్డి వోలు మలోల,శీనానాయక్,జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి సదారావు పాల్గొన్నారు.



# విధి నిర్వహణలో హరినారాయణరెడ్డి సేవలు




నెల్లూరు,జనవరి31 ప్రభాతవార్త-విద్య విది నిర్వహణలో తెలుగుగంగ పర్యవేక్షక ఇంజనీర్ కె.హరి నారాయణరెడ్డి సేవలు అభినందనీయమని ఒంగోలు జలవనరులశాఖ చీఫ్ ఇంజనీర్ కె.మురళీనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. తెలుగుగంగ ఈఈ హరినారాయణరెడ్డి పదవీ విరమణ సందర్బంగా బుదవారం రాత్రి నగరంలోని స్థానిక విపిఆర్ కన్వర్షణ్‌లో కార్యాలయ సిబ్బంది, అధికారులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా వీడో ్కలు సభను నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమంలో మురళీనాద్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. 1985లొ సాదారణ అసిస్టెంట్ ఇంజనీరుగా తన ప్రస్థానాన్ని ప్రారం భించిన హరినారాయణరెడ్డి అంకితభావంతో విధులు నిర్వహించటంతో అనతి కాలంలోనే అంచలం చెలుగా ఎదిగారన్నారు. తిరుపతి ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ ఎం.వెంకటరమణ మాట్లాడుతు 36 సంవత్సరాల ఉద్యోగ ప్రయానంలో మచ్చలేని అధికారిగా అందరి ప్రశంశలను హరినారాయణరెడ్డి అందుకోవటం గర్వకారణహన్నారు. హరినారాయణరెడ్డి మాట్లాడుతు ఏ ఉద్యోగంలో నైనా విరమణ సహజమేనని, 36 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో ఏన్నో ఎత్తుపల్లాలను చూశామన్నారు. అనేక ఆటు పోట్లకు తట్టుకుని నిలిచి ప్రజలకు సేవ చేయగలిగామని పేర్కొన్నారు. విధి నిర్వహణలో అనేక సాహసోపేతమైన నిర్ణయాలను కూడా తీసుకోవటం జరిగిందన్నారు. తన విజయ గాధలో అన్నీ విధాల సహకరించిన సిబ్బందికి, ఉద్యోగులకు, కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం హరినారాయణరెడ్డి-వాణి దంపతులకు సిబ్బంది ముఖ్యఅతిధుల చేలుత మీదుగా శాలువాలు కప్పి ఘజమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ బ్బం ది తదితరులు పాల్గొన్నారు.

## " సేవారత్న " పురస్కారం అందుకున్న డాక్టర్ చీదరాల



**బుచ్చి జనవరి 31 ప్రభాతవార్త** పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆద్వర్యంలో బుధవారం ఉద యం ఆదిత్య డిగ్రీకళాశాలలో రచయిత పంచాగ్నుల విశ్వేశ్వరశర్మ జ్ఞాపకార్ధం సమాజ సేవకులు బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన డాక్టర్ చీదరాల చిన్నయ్యకు,జిఎస్‌టి అసిస్టెంట్ కమీషనర్ డాక్టర్ సిహెచ్ ఉషాకిరణ్ చేతుల మీదుగా సేవారత్న అవార్డు ప్రధానం చేశారు.అనంతరం ఆయనను శాలువాలతో సన్మానించి పూలమాలలు వేసి సత్కరించారు.

ఈకార్యక్రమంలో అసోసియేషన్ అద్యక్షలు కె మురళీమోహన్‌రాజు, సభాద్యక్షులుగా వ్యవహారించారు. కార్యక్రమంలో డాక్టర్ కొండూరు హరినారాయణరెడ్డి, బొనిగి ఆనందయ్య,ఎన్.వి రమేష్‌బాబు, అందే శ్రీనివాసులు, ఎన్.బలరామయ్యానాయుడు తదితరులు పాల్గోన్నారు.

## ప్రజలను ధైర్యంగా ఓటు వేయమన్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి



**కొడవలూరు జనవరి 31 ప్రభాతవార్త:** ధైర్యం...గా " మీ ఇంటిలో ఎఒక్కరికి, నా వల్ల మేలు జరుగుంటే... ఓటు వేయండి. " అన్న ఒకేఒక్క ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు వై.యస్.ఆర్ ఆసరా 4వ విడత సంబరాలల్లో భాగంగా కోవూరు నియోజకవర్గంలోని కొడవలూరు మండలంలో నార్త్ రాజుపాలెం నందు బుధవారం మండలంలో 829 పొదువు సంఘాలలోని 8,001 మంది సభ్యుల మధ్య, పండుగ వాతవరణంలో అత్యంత వైభంగా, కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సభ్యులకు రూ.6కోట్ల 88 లక్షల 18వేల 649 రూపాయలు చెక్కులను పొదుపు సంఘాల అక్కచెల్లెళ్ళకు అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదుగా అసరా వలర లబ్ధి పొందిన మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చత్రపటానికి పాలాభిషేకం చేశారు. తదుపరి బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ మున్సిపాల్ చైర్పర్సన్ మోర్ల సుప్రజా మురళి చేతుల మీదగా అయన జ్యోతి ప్రజ్వలన చేయించారు. అనంతరం చెక్కలను పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు అందజేశారు. అనంతరం ఏకలవంమ గురుకుల పాఠశాల విద్యార్థుల లంబాడీ సాంస్కృతిక గీతాలు, నృత్యాలు, గిరిజన బాలురు సంక్షేమ పాఠశాల విద్యార్థు చేసిన తాడా నృత్యాలను తిలకించారు. వారికి నగదు బహుమతులు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మానిఫేస్టోలో చెప్పిన విధంగా మహిళలకు పెద్దపీఠం వేసి, చెప్పిన వాగ్ధానం నిలబెట్లుకున్న ఏకైక ముఖ్యమంత్రి అని వెల్లడించారు. కొడవ లూరులో అసరా కింద చేసిన సహాయం 27కోట్ల 23లక్షల రూపాలయలు అని తెలిపారు. " మహిళ మహోన్నత వ్యక్తి, అనంత శాంతి మూర్తి,పురోభివృద్ధికి ఆధారం-ఆలోచనకు శ్రీకారం... స్త్రీ శక్తి అపారం... స్త్రీ శక్తి అమూల్యం... స్త్రీ పాత్ర అనితర సాధ్యం... నీకు లేదు ఏది అసాధ్యం అని మహిళలు ఒక శక్తితో సమానం అని మీరు లేనిదే సృష్టి లేదని పేర్కొన్నారు. కాబట్టి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మీకు చెప్పిన వాగ్ధానాలు నెరవేరుస్తున్నారు అని మీకు తెలుసు అని తెలిపారు. స్త్రీ లేకపోతే జననం, గమనం సృష్టిలో జీవం లేదు అని, స్త్రీ లేకుంటే అసలకు సృష్టే లేదన్నారు. మీరందరు ఒక్కసారి అలోచించాలని కోరారు. నాలుగున్నార సంవత్సరంలో జగన్మోహన్‌రెడ్డి కలమతాలకు, రాజకీయపార్టీలకు అతీతంగా అందరికి బటన్‌నోక్కివారివారి ఖాతాలలో సంక్షేమ నగదును అందజేయగా, చంద్రబాబు 9 సంవత్సరాలలో ఏమి చేసాడు అని ప్రశ్నించారు. కరోనా సమయంలో అందరు ప్రజలకు అందుభాటులో లేరని, ఇప్పుడు వేషాలు వేసుకోని వస్తున్నారు అని, ఈ విషయాని ప్రజలు గమనిస్తున్నారు అని అన్నారు. ఎన్నికలు సమయం దగ్గర పడిందని కోవూరు నియోజకవర్గంలో ప్రజల జగన్మోహన్‌రెడ్డి పక్షం నిలబడుతారని, తిరిగి జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి చేసుకుంటారని తెలిపారు. అయనను శాసనసభ్యులుగా, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని రాజసభసభ్యులుగా గెలిపిస్తారు అని ఆశభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చపతిరావు, బుచ్చి మున్సిపాల్ చైర్పర్సన్ మోర్ల సుప్రజా మురళి మాట్లాడేరు. డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, కోవూరు యువజన విభాగం అధ్యక్షులు నల్లపరెడ్డి రజిత్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు దోడ్డం రెడ్డి నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర పశుగణాభివృద్ధి చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, నియోజ కవర్గం మండల కన్వీనర్లు, స్థానిక సంస్థల ప్రజల ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు,అధికారులు పోదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గోన్నారు.